తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT



మహా కుంభమేళాలో పవిత్ర స్నానాలే కాకుండా.. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా జరుపుతారు. కుంభమేళా సమయంలో నదుల ఒడ్డున భక్తులు వివిధ పూజలు, ఆచారాలు, అగ్ని వేడుకలు జరుపుకుంటారు.

వారణాసి , డైలీ రిపోర్ట్ ప్రతినిధి

సంపుటి 1 సంచిక :154. ఎడిటర్: దాస శ్రీనివాస్ ప్రచురణ: హైదారాబాద్ మంగళవారం 07-01-2025 వెల: 5/రూ.

కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

ఈ నెల 9వ తేదీన విచారణకు హాజరు కావాలంటూ ఆదేశాలు

ఉదయం ఏసీబీ ఆఫీస్ ముందు కేటీఆర్ హైడ్రామా

# కేటీఆర్ ఇంట్లో ఏసీబీ సోదాలు



**తెలంగాణ బ్యూరో/ మహబూబ్ నగర్: జనవరి 06(డైలీ రిపోర్ట్):**

తెలంగాణలో రాజకీయాలు రోజు రోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. సంచలనంగా మారిన ఫార్ములా ఈ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ, ఈడీ కేసులు, నోటీసులు, విచారణలు నడుస్తుండగా.. ఇప్పుడు సోదాలు కూడా మొదలు పెట్టారు. ఫార్ములా ఈ రేసు కేసులో భాగంగా.. ఈరోజు (జవనరి 06) గచ్చిబౌలిలోని కేటీఆర్ నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. అయితే.. ఈ విషయాన్ని కేటీఆర్ ఉదయమే చెప్పటం గమనార్హం.

తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. నోటీసులు, కేసులు, విచారణలతో రాష్ట్ర రాజకీయాలు హాట్ హాట్‌గా నడుస్తుండగా.. ప్రస్తుతం మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ఫార్ములా ఈ రేసు కేసులో ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఏ1గా పేర్కొనగా.. ఏసీబీ, ఈడీ వరుసగా నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాగా.. ఈరోజు ఏసీబీ విచారణకు హజరయ్యేందుకు వెళ్లిన కేటీఆర్.. తన లాయర్‌ను అనుమతించలేదన్న కారణంతో తిరిగి వచ్చేసిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. ఈ కేసు దర్యాప్తులో భాగంగా.. కేటీఆర్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలకు ఉపక్రమించారు. గచ్చిబౌలిలోని ఓరియన్ విల్లాస్‌లో ఏసీబీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఈ ఏసీబీ సోదాలు ప్రస్తుతం రాష్ట్రమంతా చర్చనీయాంశంగా మారాయి. తర్వాత ఏం జరుగుతుందన్నది ఉత్కంఠగా మారింది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఢిల్లీ పెద్దలు సహకారం లేదు

- లక్షల కోట్ల అప్పు చేశారని కేఏ పాల్ విమర్శ
- రాష్ట్రాన్ని దోచుకున్నారని మండిపాటు
- రేవంత్ వచ్చిన తర్వాత అప్పులు మరింత పెరిగాయని వ్యాఖ్య

**తెలంగాణ బ్యూరో/ మహబూబ్ నగర్: జనవరి 06(డైలీ రిపోర్ట్):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంతో చేయాలని ఉందని... కానీ ఢిల్లీ పెద్దలు ఆయనకు సహకరించడం లేదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన పదేళ్ల పాలనలో రూ. 7 లక్షల కోట్లు అప్పు చేశారని... రాష్ట్రాన్ని దోచుకున్నారని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో చేయాలని ఉన్నా... రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోవడం వల్ల అనుకున్నంతగా చేయలేకపోతోందని అన్నారు.తెలంగాణ అప్పు తీర్చేందుకు మాట్లాడదామని రేవంత్ రెడ్డి తనతో అన్నారని... తాను అందుకు అంగీకరించానని కేఏ పాల్ చెప్పారు. రేవంత్ వచ్చిన తర్వాత అప్పులు మరింత పెరిగాయని... దీంతో ఎన్నికల వాగ్దానాలను కూడా అమలు చేయలేకపోతున్నారని అన్నారు. రేవంత్ వాగ్దానాలు ఫెయిల్ అయ్యాయి కాబట్టే తాను రంగంలోకి దిగానని చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కు కూడా ఎంతో చేయాలని ఉన్నప్పటికీ చేయలేకపోతున్నారని కేఏ పాల్ వ్యాఖ్యానించారు.



## వాయిల సింగారం వివోఏ ఎన్నిక




**అనంతగిరి,జనవరి6,(డైలీ రిపోర్ట్):**

మండల పరిధిలోని వాయి ల సింగారం గ్రామంలో నూతన వివో ఏ ను నియమించినట్లు ఏపీఎం లక్ష్మి తెలిపారు.సోమవారం వివో అధ్యక్షురాలు బుర్ర కళ్యాణి అధ్యక్షతన జరిగిన సంఘ బంధం సమావేశంలో మెజార్టీ సభ్యులు గ్రామానికి చెందిన పోతురాజు కళ్యాణిని ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో సిసి ఏసు, ఎమ్మెస్ అధ్యక్షురాలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# జాబితా విడుదల చేసిన ఎన్నికల సంఘం

తెలంగాణలో మొత్తం ఓటర్లు 3,35,27,925 మంది

పురుషులు- 1,66,41,481



మహిళలు- 1,68,67,735

థర్డ్ జెండర్ ఓటర్లు- 2,829

శేరిలింగంపల్లిలో అత్యధికంగా 7,65,982 ఓటర్లు.. భద్రాచలంలో అత్యల్పంగా 1,54,134 ఓటర్లు

సవరించిన జాబితా విడుదల చేసిన ఎన్నికల సంఘం

# సీఎంను కలిసిన గూడూరి శ్రీనివాస్



## - చేనేతలకు అండగా నిలవండి రేవంత్ ను కోరిన గూడూరి



**సిద్ధిపేట , (డైలీ రిపోర్ట్) , జనవరి 06 :**

రాష్ట్ర కాంగ్రెస్ చేనేత వీవర్స్ సెల్ ఛైర్మెన్ గూడూరి శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆయన సీఎంకు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎంతో గూడూరి కొద్ది సేపు ముచ్చటించారు. సిద్ధిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి పై వివరించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు , కాంగ్రెస్ పాలన పై ప్రజల్లో ఉన్న అభిప్రాయం పై శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కార్యకర్తలను కలుపుకుని వెళ్లాలని సీఎం సూచించినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కువగా ఉన్న చేనేత కార్మికులను ఆధుకోవడానికి ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. పేదరికంలో మగ్గుతున్న చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మిగించే విధంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించినట్లు గూడూరి శ్రీనివాస్ తెలిపారు.

డైలీ రిపోర్ట్
DAILY REPORT
సోమవారం
06-01-2024

# వెంకటాపూర్ నూతన తహసిల్దార్ గా గిరిబాబు బాధ్యతలు




**వెంకటాపూర్ ,జనవరి 06:(డైలీ రిపోర్ట్):**

వెంకటాపూర్ మండల నూతన తహసిల్దార్ గా గిరిబాబు సోమవారం బాద్యతలు స్వీకరించారు. గతంలో తహసీల్దార్ గా పనిచేసిన సదానందం ఇటీవలే పదవి విరమణ పొందగా, తాడ్వాయి మండలంలో పనిచేస్తున్న తహసీల్దార్ గిరిబాబు బదిలీపై వెంకటాపూర్ మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించే ముందు రామప్ప దేవాలయానికి చేరుకొని రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ.. మండల ప్రజల సమస్యల పరిస్కారం కొరకు కృషి చేస్తానని, వివిధ పనుల నిమిత్తం ప్రజలు నేరుగా కార్యాలయానికి రావాలని, ఏ సమస్య ఉన్న నేరుగా తనను సంప్రదించాలని, విధి నిర్వహణలో భాగంగా అందరూ సహకరించాలని అయన కోరారు.

# ప్రసాద్, సాస్కి ప్రాజెక్టుల పనులను త్వరగా పూర్తి చేయాలి



## పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్

**వెంకటాపూర్ ,జనవరి 06:(డైలీ రిపోర్ట్):**

రామప్ప పర్యటక ప్రాంత అభివృద్ధి ప్రసాద్, సాస్కి ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా పర్యటనలో భాగంగా మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప దేవాలయాన్ని పర్యాటక సాంస్కృతిక యువజనుల ఆర్కియాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మితా సబర్వాల్ చేరుకోగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పూల మొక్కను అందచేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామప్ప దేవాలయం పరిధిలో జరగుతున్న ప్రసాద్, సాస్కి ప్రాజెక్టుల పనుల గురించి కలెక్టర్ వివరించారు. రామప్ప దేవాలయానికి విచ్చేసిన పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్ కు దేవాలయ వేద పండితులు సంప్రదాయాల వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రుద్రేశ్వరుడినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆలయ మండపంలో పట్టు వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ప్రసాద్ స్కీం ద్వారా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పార్కింగ్ మరియు ఇంటర్ప్రిటేషన్ సెంటర్ పనులను పర్యవేక్షించి, రామప్ప హరిత కాటేజ్ లను సందర్శించారు. ఈ సందర్భంగా పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్ మాట్లాడుతూ.. యునెస్కో వరల్డ్ హెరిటేజ్ రామప్ప టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ లో భాగంగా గత సంవత్సరం 60 కోట్లు ప్రసాద్ స్కీమ్ లో మంజూరైన పనులు, ఈ సంవత్సరం సాస్కి స్కీం ద్వారా 73 కోట్ల నిధులు మంజూరైన సందర్భంలో రామప్ప పరిసర ప్రాంతాల్లో పర్యాటకులకు ఏ విధమైన ఫెసిలిటీస్ ఉంటే ఎక్కువ పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాట్లు ఉండాలని సలహాలు సూచనలు చేశారు. కాంట్రాక్టర్స్ పిలిచి బాగా చేస్తున్నారనీ, టైంలో పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని సూచించారు. రామప్ప టెంపుల్ లో సౌండ్ అండ్ లైట్ షో గురించి ఆర్కే లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో చర్చించి ఏ విధంగా లైట్ అండ్ సౌండ్ షో ఏర్పాటు చేయాలో, ఎప్పటివరకు చేస్తారనే విషయాలను చర్చించారు. అదేవిధంగా టెంపుల్ లోని కళ్యాణ మండపం పనులను పరిశీలించారు. కళ్యాణ మండపం పనులు త్వరగా పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని కోరారు.

# పిండి వంటలు చేస్తూ నిరసన తెలిపిన సమగ్ర శిక్షా ఉద్యోగులు



**ములుగు జనవరి 06:(డైలీ రిపోర్ట్):**

జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన సమ్మె సోమవారం 28వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారి పిండి వంటలు చేస్తూ తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. గత సంవత్సరం ఎన్నికల ముందు టిపిసిసి అధ్యక్ష హోదాలో ఉండి తమ ప్రభుత్వం రాగానే 100 రోజుల్లో రెగ్యులర్ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రి హోదాలో ఉండి రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన మాట తప్పుకోవడం సరికాదని, సమాన పనికి సమాన వేతనం అనే కోర్ట్ తీర్పును పట్టించుకోకుండా రెగ్యులర్ చేయకూడదన్న తీర్పును పట్టించుకోవడం ఏమిటని అన్నారు. తాము చేస్తున్న న్యాయ పోరాటంలో ఏ అధికారికి గానీ రాజకీయ నాయకులకు గాని భయపడేది లేదని, తమ సమస్యలన్నీ కూడా న్యాయమైనవేనని పరిష్కరించేంతవరకు సమ్మెను విరమించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, మహిళ అధ్యక్షులు జీవనప్రియ, కోశాధికారి కుమార్ పాడియా, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, భూరెడ్డి విష్ణు, సహాయ కార్యదర్శులు సుజాత, సమన్వయకర్తలు చిరంజీవి, రాజేశ్వరి, దేవి, లలిత, ప్రమీల, అర్చన, కార్యవర్గ సభ్యులు జాటోత్ రవి, దేవేందర్, లక్కి రవి, చందన, మమత, సుబ్బారెడ్డి, రమేష్, సంజీవ, స్వాతి, స్వప్నలత, యశోద, స్వరూప, రజిత, ఈశ్వరి, స్పెషల్ ఆఫీసర్లు, సమగ్ర శిక్షా ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి, జనవరి06 :(డైలీ రిపోర్ట్):**

వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రోడ్డు భద్రత వర్సోత్సవాల సందర్భంగా అధికారుల చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా రవాణా శాఖ అధికారి మానస ఆధ్వర్యంలో అధికారులందరి చేత రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. అందరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి నెలను జాతీయ రోడ్డు భద్రత మాసం గా ప్రకటించిన నేపథ్యంలో, ప్రతిరోజు రోడ్డు భద్రతపై విభిన్న అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించడమే కాకుండా ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని చెప్పారు. మనిషి జీవితం అనేది చాలా విలువైనదని హెల్మెట్ ధరించడం ద్వారా జీవితాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు.

జనవరి 8వ తేదీన బైక్ ర్యాలీ

జాతీయ రోడ్డు భద్రత వర్సోత్సవాల్లో భాగంగా అందరికీ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు జనవరి 8వ తేదీన ఐ డి ఓ సి నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ర్యాలీలో, అధికారులు, యువత, ప్రజలు హెల్మెట్ ధరించి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రతిజ్ఞ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ప్లెక్సీ దగ్ధం చేసిన బీఆర్ఎస్ నేతలు

**తెలంగాణ బ్యూరో ,జనవరి 06:(డైలీ రిపోర్ట్):**

వలిగొండ మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సీఎం ప్లెక్సీ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికీ రైతులకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేదని అన్నారు. అధికారంలోకి వస్తే రైతు భరోసా 15,000 ఇస్తామని రెండు పర్యాయాలు ఇవ్వకుండా మూడో పర్యాయం అందిస్తామని అది కూడా 12,000 అని చెప్పడం ఇది రైతులను మోసం చేయడమేనని చేతగాని ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని ఆయన అన్నారు. రైతులను, మహిళలను, భూములు లేని రైతులను, పెన్షన్ దారులను కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వంగాల వెంకన్న గౌడ్, సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్, దేగల పాండరి, కొంతం శ్రీనివాస్, పబ్బు స్వామి, పనుమటి మమత, మద్దెల మంజుల, కాసుల పెద్దలు, గంగారం రమేష్, ఐటిపాముల ప్రభాకర్, ఎదురుగట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి ,జనవరి ప్రతి ఒక్కరికి నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




**సంగారెడ్డి , డైలీ రిపోర్ట్ జనవరి 06**

సంగారెడ్డి జిల్లా నుండి రెవెన్యూ శాఖ , పోలీస్ శాఖ ,రవాణా శాఖ , రోడ్లు మరియు భవనాలశాఖ , పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడారు . జిల్లాలోప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) వద్ద ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు .జిల్లాలో ట్రాఫిక్ సమస్యలను తొలగించడానికి సి ఎస్ ఆర్ ఫండ్స్ కింద పోలీస్ శాఖకు మోటార్ బైకులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కార్యక్రమాలు కల్పించడం, పాఠశాలలు, కళాశాలల వద్ద ట్రాఫిక్ రూల్స్ తెలిపే విధంగా సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లాలో ప్రతి మూడు మాసాలకు ఒకసారి సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని అవుతుందని తెలిపారు . ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ,కళాశాలల విద్యార్థులతో రోడ్డు భద్రతా ప్రమాణాలపై ర్యాలీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చిన్నారులలో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి పాఠశాలల యాజమాన్యాలతో చర్చించడం జరిగిందని తెలిపారు .జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు .

అనంతరం సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలమేరకు జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రోడ్డు భద్రతా మాసోత్సవ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ విస్తృతంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా విస్తృతంగా జిల్లాలోప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు, రంగోలీ, వ్యాస రచన పోటీలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో బ్లాక్ స్పాట్ లను గుర్తించి ఆయా ప్రాంతాల్లోని ప్రమాదాలనివారణచర్యలు చేపట్టాలని తెలిపారు . క్షతగాత్రులకు హాస్పిటల్ లో వైద్య సౌకర్యాలు అందే విధంగా ఏర్పాట్లు చేయాలనీ తెలిపారు.ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులచే ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం ఆదేశించిన విధంగా ఆర్& బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు . రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా చూడాలని అన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు . రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు తెలిపిన విధంగా ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని, రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం చేయాలనీ స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోఅదనపు కలెక్టర్ మాధురి ( రెవెన్యూ ), అదనపు ఎస్పీ సంజీవరావు ,జిల్లా రవాణా శాఖాధికారిణి ఏం.అరుణ , ఈ ఈ ఆర్ &బి రవీందర్,ఈ ఈ పి ఆర్ జగదీశ్, సంబంధిత శాఖల అధికారులు,తదితర పాల్గొన్నారు.

# కాలమానిని మరియు డైరీ ఆవిష్కరణ




**శంకర్పల్లి , డైలీ రిపోర్ట్ జనవరి 06**

పి ఆర్ టి యు టి ఎస్ షాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్, ఉపాధ్యాయుల గుర్తింపు కార్డులు,మరియు డైరీ ఆవిష్కరణ కార్యక్రమం MRC షాబాద్ లో మండల విద్యాధికారి లక్ష్మణ్ సార్ గారి చేతులమీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది,ఉపాధ్యాయుల ఐడి కార్డులు మర్పల్లి అశోక్ మౌర్య గారి సౌజన్యంతో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా పిఆర్టియు టిఎస్ అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి గారు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో షాబాద్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవీడ్ రెడ్డి, కృష్ణ సార్ గారు, మరియు గౌరవ అధ్యక్షులు అంజన్న గారు,మరియు రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు, ఉపాధ్యాయులు ఖాజాపాషా,జైపాల్ రెడ్డి, చంద్రయ్య,దశరథ్ రెడ్డి, పరమేష్, తదితరులు పాల్గొన్నారు

# ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా అరెస్టులు చేయిస్తుంది



**గండిపేట్ , డైలీ రిపోర్ట్ జనవరి 06**

ప్రశ్నించే వారిని కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా పోలీసులతో అక్రమ అరెస్టులు చేయిస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. నూతనంగా ఆరాంఘర్ నుంచి బహదూర్ పురా వరకు ప్రజల డబ్బులు, జీహెచ్‌ఎంసీ నిధులు 800 కోట్లు ప్రజాధనంతో నిర్మించిన ఫ్లై ఓవర్‌పై ఎంఐఎం పార్టీ జెండాలు, తోరణాలు కట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తక్షణమే వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. లేని యెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. శంషాబాద్ ఎలైట్ హోటల్‌లో బీజేపీ పార్టీ ప్రోగ్రామంలో ఉన్న ఆయనను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక కార్పొరేటర్‌గా తనకు ఆహ్వానం లేకుండా ఫ్లైఓవర్ ఎలా ప్రారంభిస్తారన్నారు. గత నెలనే ఇది వాస్తవానికి ఇనాగ్రేషన్ జరగాల్సి ఉందన్నారు. స్థానిక మజ్లీస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసి రానందున మళ్లీ ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని పెట్టి ఒక సీఎం అయి ఉండి కూడా ఇతర చేతగానితనం చేస్తున్నందుకు ఎంఐఎం పార్టీ సొంత నిఃధులతో పూర్తి చేసినట్లుగా చేతగాని సీఎం వాళ్లకి వత్తాసు పలుకుతూ ఎంఐఎం ఫ్లెక్సీలు పెట్టడం హేయమైన చర్య అన్నారు. వీటిని తొలగించాలని అధికారులను కోరడంతో తనను అరెస్టు చేశారన్నారు. దుర్మార్గంగా పోలీసులను పెట్టి బీజేపీ పార్టీని ఆపలేరని ఇలా బలవంతంగా చేసి షాపూర్ పీఎస్‌కు తరలించారన్నారు. అక్రమ అరెస్టులతో బీజేపీ నాయకులను అడ్డుకోలేరని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

---



# అంజలి మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన విశేషాలివే..



**డైలీ రిపోర్ట్ న్యూస్ డెస్క్:**

గేమ్ ఛేంజర్‌లో నా పాత్ర పేరు పార్వతి. మా అమ్మ పేరు కూడా పార్వతి. శంకర్ గారు కథ చెప్పినప్పుడు.. కారెక్టర్ పేరు చెప్పినప్పుడు మా అమ్మే గుర్తుకు వచ్చారు. ఆ విషయాన్ని ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చెబుదామని అప్పటి నుంచీ వెయిట్ చేస్తూనే వచ్చాను. ఈ కారెక్టర్ నా నుంచి చాలా డిమాండ్ చేసింది. నేను కూడా అదే స్థాయిలో నటించానని అనుకుంటున్నాను. శంకర్ గారు నా పర్ఫామెన్స్‌ను చూసి చాలా చోట్ల మెచ్చుకున్నారు. ఇది నా కెరీర్‌లో ది బెస్ట్ చిత్రం, కారెక్టర్ అవుతుంది. సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ మంచి పేరు వస్తుంది.

# 'ప్రభాస్ చేసిన పనికి షాకైన ఫ్యాన్స్..



**డైలీ రిపోర్ట్ న్యూస్ డెస్క్:**

గేమ్ ఛేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్ రాజమండ్రి కి దగ్గర్లోని వేమగిరిలో ఘనంగా జరిగింది. ఈఈవెంట్ కు పవన్ కల్యాణ్ అతిథిగా రావడమే ప్రత్యేకత. గోదావరి జిల్లాలో ఈ వేడుక నిర్వహించడం, పవన్ రావడం తో మెగా అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రామ్ చరణ్ నుంచి దిల్ రాజు వరకూ అందరూ ముక్తసరిగానే మాట్లాడారు. సమయం మించిపోతోందనో, వేడుక రసాభస కాకూడదనో... మైకు పట్టుకొన్న వాళ్లంతా క్లుప్తంగా తమ ప్రసంగాలు ముగించారు. ఓ దశలో పవన్ కూడా 'స్పీచులు త్వరగా ముగించండి' అంటూ నిర్వాహకులకు సూచన ఇచ్చారు. సినిమా వేడుకల్లో తరచూ చూసే వినోద కార్యక్రమాలేం కనిపించలేదు. పవన్ కల్యాణ్ స్పీచ్ ఒక్కటే ఈ వేడుకకు ప్రధాన ఆకర్షణ అయ్యింది.పవన్ ఈ వేదికపై చాలా విషయాలు మాట్లాడారు. వేదికపై ఉన్నవాళ్లందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, దాదా సాహెబ్ ఫాల్కే దగ్గర్నుంచి.. మహేష్, ప్రభాస్ వరకూ తెలుగు చిత్రసీమకు వన్నె తెచ్చిన హీరోల్నందరినీ గుర్తు చేసుకొన్నారు. వాళ్లకు కృతజ్ఞతలు తెలిపారు. అన్నింటికంటే ముఖ్యంగా తన ఉన్నతికి కారణమైన చిరంజీవిని ఈ వేదికపైనుంచి కృతజ్ఞతలు చెప్పుకొన్నారు. తమ కుటుంబం నుంచి ఎవరు ఎదిగినా దానికి కారణం ఆయనే అంటూ పవన్ చెప్పిన మాటలు అభిమానుల్ని ఆకట్టుకొన్నాయి.ప్రభాస్ 'కల్కి' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైనా బాలీవుడ్ క్వీన్ దీపికా పదుకొనే. దేశవ్యాప్తంగా అత్యుతమ నటులలో ఆమె ఒకరు. నేడు ఆమె 39వ పుట్టినరోజు. అయితే ఏ సెలబ్రెటీ బర్త్ డేకి పెద్దగా సోషల్ మీడియా ద్వారా విషెస్ చెప్పని ప్రభాస్.. దీపికా పుట్టిన రోజుకి మాత్రం స్పెషల్ పోస్ట్ పెట్టారు. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా.. "ఎవర్ టాలెంటెడ్ అయినటువంటి దీపిక పదుకొనే కి పుట్టినరోజు శుభాకాంక్షలు.. ఎప్పటికీ అంతులేని హ్యాపీనెస్, ఆనందం ఇలాగే ఉండాలి" అంటూ సంతోషంగా ఉన్న దీపికా ఫోటోని షేర్ చేశారు. దీంతో ప్రభాస్ అభిమానులు కూడా దీపికాకు జోరుగా బర్త్ డే విషెస్ చెబుతున్నారు.

